సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**నవంబర్ 05, 2019**

# రిజర్వు బ్యాంకు పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డిపాజిటర్లకు డబ్బు వాపసు (విత్‌డ్రాయల్) పరిమితిని ₹ 50,000 / - కు పెంచింది

అక్టోబర్ 14, 2019 తారీఖున భారతీయ రిజర్వు బ్యాంకు పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోఆపరేటివ్ (పిఎంసి) బ్యాంక్ లిమిటెడ్ డిపాజిటర్లకు వారి ఖాతాల్లోని మొత్తం నిల్వలో ₹ 40,000/- (నలభై వేల రూపాయలు మాత్రమే) వరకు వాపసు చేసుకునేందుకు అనుమతి ఇచ్చిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవలసినది.

ఆ బ్యాంక్ లో ద్రవ్యలభ్యత స్థితి ని మరియు డిపాజిటర్లకు బ్యాంక్ చెల్లింపులు జరిపే సామర్థ్యాన్ని సమీక్షించిన అనంతరం, ఈ విత్‌డ్రాయల్ పరిమితిని ₹ 50,000 (యాభై వేల రూపాయలు మాత్రమే) కు పెంచాలని (ఇంతకుమునుపు అనుమతించిన ₹ 40,000/- తో కలిపి) భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ణయించింది. ఈ సడలింపు మూలంగా, 78 శాతం పైచిలుకు ఆ బ్యాంకు డిపాజిటర్లు వారి ఖాతా నిల్వనంతా వాపసు చేసుకోగలుగుతారు.

అంతేగాకుండా, బ్యాంక్ సొంత ఎటియంల నుండి నిర్ణీత పరిమితి ₹ 50,000 వరకు డిపాజిటర్లకు విత్‌డ్రాయల్ ను అనుమతించాలని కూడా నిర్ణయించబడింది. దీనివల్ల, విత్‌డ్రాయల్ ప్రక్రియ సులువౌతుందని భావిస్తున్నారు.

రిజర్వు బ్యాంకు పరిస్థితిని చాలా నిశితంగా పరిశీలిస్తూ బ్యాంక్ డిపాజిటర్ల పరిరక్షణ కోసం అవసరమైనన్ని తదుపరి చర్యలను కొనసాగిస్తుంది.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/1110**